# AIIC UNION జోనల్ ప్రధాన కమిటి బాధ్యతలు-విధులు

Registered Under Government of India & Affiliated in World in World Council of Independent Christian Churches (WCICC) Newyork, USA& International Christian Ambassidors of God (ICAG) Australia.

JAS-ANZ
Certified Under
ISO 9001:2008
Acc.No. M31112041N

1. ప్రతి రాష్ట్రములో నెలలో మొదటి దినమున - అన్నిజిల్లాల్లో ఆ దినము ఉదయ కాలము 6.00 నుండి ఉ. 10.00 గం.ల వరకు మీ ప్రాంతములో కనీసం పదిమంది పాస్టర్లు ప్రార్థించవలెను. పైన తెలిపిన సమయము కాక వేరే సమయంలో ప్రార్థన పెట్టుకోరాదు.

2. ప్రధాన కమిటి వాళ్ల ప్రతి నెల వారు విధిగా ఇతర మండలములో, పైన తెలిపిన నిబంధనను పాటిస్తూ ప్రతి మండలములో పది మంది పాస్టర్లు తగ్గకుండా ఏర్పాటు చేసుకొవాలి. మరియు ప్రతి నేల ఒక ఎఐఐసి-యూనియన్ మెంబర్‌షిప్ కలిగిన దైవజనులు మరియొక దైవజనుని ఈ ప్రార్థనకు విధిగా తీసుకొనిరావలెను. నూతనముగా వచ్చిన కాపరికి యూనియన్ గురించి క్లుప్తంగా తెలియపరచాలి.

3. ప్రార్థన అనంతరం క్రొత్త సభ్యత్వం వారిని చేర్చుకోవాలి మరియు రూ. 20 ప్రతి నెల విధిగా పాత, క్రొత్త, పాస్టర్లందరును విధిగా చెల్లించాలి. రూ. 20/- మరియు రూ. 500/- చెల్లించిన పాస్టర్ల రశీదును జాగ్రత్తగా భద్రపరచవలెను.

4. ప్రతి జోన్ ఛైర్మన్‌లు + జనరల్ సెక్రటరీలు + ట్రజరర్ ఈ ముగ్గురు ప్రతి నెల ముగ్గురి సంతకాలతో పాటు ప్రతి నెల రిపోర్టు హెడ్ ఆఫీస్‌కి 10వ తారీఖు లోపుగా విధిగా పంపించాలి. 10వ తారీఖు లోపుగా మీ జోనల్ రిపోర్టు అందనిచో రాయితీలలో కోత విధించబడును. మరియు అనెల వసూలు చేసిన యూనియన్ సభ్యత్వ సొమ్మును విధిగా యాక్సిస్ బ్యాంక్ ఏసి. నెం. 914020006542436 బ్రాంచ్ మోతి నగర్, హైదరాబాద్‌లో జమ చేయాలి. ప్రతి మెంబర్‌షిప్ రూ. 500/- లలో నుండి రూ. 150/-లు హెడ్ ఆఫీసు ఎ/సిలో జమ చేయాలి. మిగతా రూ. 150/-మీ జోన్‌లలో బ్యాంక్ ఎ/సి లో జమ చేసి అవసరము వున్నంత వరకు మాత్రమే ఖర్చు చేయగలరు. ప్రతీ ఒరిజినల్ బిల్లు మీ ట్రెజరర్ వద్ద వుండాలి.

5. ప్రతి నెల తప్పని సరి మీ జోన్‌లలో 10 మందిని నూతన మెంబర్‌షిప్ చేయించాలి.

6. ప్రతి నెల కనీసం నాలుగు మండళ్ల ప్రతి జోన్ ఛైర్మన్‌లు + జనరల్ సెక్రటరీలు + ట్రజరర్ ఎక్జికూటివ్ కమిటి వారు దర్శించాలి యూనియన్ గురించి తెలపాలి. మరియు ఉచిత అప్లికేషన్ ఫారములు ఇచ్చి వాటిని ఫోటోలతో సహా పూర్తిచేసి వెంటనే తీసుకొని హైదరాబాద్ ఆఫీసుకు పంపించగలరు.

7. నెలకొక సారి జోనల్ కమిటి అంతా కలసి యూనియన్ అభివృద్ధి కొరకై క్రొత్త ప్రణాళికలను రూపొందించాలి.

8. ప్రతి జోన్‌లో ప్రతి నెల ఏదైన ఒక ఛారిటి అనగా సచ్ఛంద సేవా కార్యక్రమములు చేయుటకు ప్రయత్నించగలరు.

9. జోనల్ కమిటిలో పని చేయుటకు ఎవరైనా ముందుకు వచ్చినట్లయితే వారి పేర్లను వ్రాసి వారికి ఒక ప్రత్యేకమైన పోస్టును క్రియేట్‌చేసి ఇవ్వగలరు.

10. ప్రతి దినము మీ ప్రార్థనలోను సంఘ ఆరాధనలోను ఎఐఐసి-యూనియన్, యొక్క ప్రతి నెల ప్రార్థన అంశములపై దయచేసి ప్రార్థించగలరు.

11. మీ ప్రాంతములో సమాధుల తోట కొరకు మరియు పాస్టర్ల ఇళ్ల కొరకు 10 నుండి 20 ఎకరాలు ప్రభుత్వ స్థలమున్నచో వెంటనే దాని సర్వే నెం. ఫోటోలు జత పరచి మీ జిల్లాల లోని కలక్టర్ కార్యాలయానికి అప్లికేషన్ పెట్టి ఒక కాపి హైదరాబాద్ ఆఫీసుకు పంపాలి.

12. ప్రతి నెల, ఏ-సంఘకాపరి అయిన వారి సంఘము యొక్క దశమ(10%) బాగములను ఎఐఐసి-యూనియన్ కి ఇచ్చినట్లయితే ప్రతి సంవత్సరము జరుగు జనరల్ బాడి మీటింగ్‌లో అసంఘ కాపరిని సన్మానిస్తూ మంచి బహుమానము ఇవ్వబడును.

13. ప్రతి నెల తూచ తప్పకుండా జోన్ ఛైర్మన్‌లు నెల రిపోర్టులు సరియైన సమయములో నిబంధనలు పాటించి జోన్ ఛైర్మన్‌లకు సెక్రటరీకు ట్రెజరర్‌లకు సన్మానముతో ఒక షీల్డ్ ఇవ్వబడును. మరియు జోన్‌లో వున్న నాలుగు ఛైర్మన్‌లలో ఒకరి జిల్లా ఛైర్మన్‌లుగా ప్రమోషన్ ఇవ్వబడును.

14. ఎఐఐసి-యూనియన్ డబ్బులను దుర్వినియోగము చేసిన వారిపై కఠిన చర్య వుంటుంది. మరియు అన్ని జిల్లాలలో కూడా వారి పేర్లను బహిరంగంగా తెలియపరచబడును. (కంపూటర్ ద్వారా)

15. **AIIC UNION Fund Raising** చేయుటకు ముందుకు వచ్చే పాస్టర్లకు ప్రత్యేకమైన ధన సహాయము అనగా **GIFT** ఇవ్వబడును.

16. కమిటీ లేనిచోట స్వయంగా వెళ్లి ఎఐఐసి-యూనియన్ గూర్చి తెలియపరిచితే ఆ జోన్‌లో కమిటీ వేసే దినమున వారిని సన్మానించబడును.

17. ప్రతీ జోన్‌లో **AIIC UNION** యొక్క **Name Boards** వ్రాయించాలి. మరియు గోడలపైగాని, అడవులలోగాని ఖాళీ స్థలములలో "**AIIC UNION** ఆశీర్వదించబడునుగాక" అని వ్రాయాలి.

ఇట్లు ప్రభు నామములో


**Arch bishop Dr. R. Harry, Sebastian**

H.No.1-171/1 4th Floor, Amrith Complex, Snehapuri Colony, Mothi Nager, Hyderabad - 18, T.S. 040-23831410,40154855
Email: aiicdiocese@gmail.com, www.aiicdiocese.org


**Axis Bank A/c. No-914020006542436 - IFS code. UTIBOOO1922, Moti Nagar Branch Hyd. T.S.**

Certified Under
ISO 9001:2008
JAS-ANZ

# AIIC-DIOCESE

## ALL INDIA INDEPENDENT CHURCHES DIOCESE

Registered Under Government of India & Affiliated in World in World Council of
Independent Christian Churches (WCICC) Newyork, USA&
International Christian Ambassidors of God (ICAG) Australia.

## ఎఐఐసి-డయాసిస్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం

ఐక్య డయాసిస్ భారతదేశములోని మొట్టమొదటి ఇండిపెండింట్ చర్చిలకు డయాసిస్, ఇంత వరకు ఇండిపెండెంటె చర్చిలు చెల్లాచెదురుగా ఉండి, ఐక్యంగా లేక ప్రతి సమస్యలలో ఒంటరిగా నలిగిపోతున్న సమయంలో పరిశుద్ధాత్మ దేవుని ప్రేరేపణ చేత 2009లో స్థాపింతబడినటువంటి డయాసిస్, ఆల్ ఇండియా ఇండిపెండెంట్ చెర్చెస్ డయాసిస్ **AIIC - DIOCESE**

**DIOCESE:** డయాసిస్ అనగా పరిధి అనియు, బిషప్ యొక్క ఆధ్వర్యములో పాలించు సభ అని అర్ధము.

**EPISCIPAL:** ఎపిస్కోపల్ అనగా ఎ గ్రూప్ ఆఫ్ బిషప్ అని అర్ధము. "క్రైస్తవ మత విషయక పరిపాలన" గవర్నమెంట్ ఆఫ్ ది చర్చ్ బిషప్‌లచే పాలించబడుట అని అర్ధము. ఈ అధికారము 1872 (చట్టం) ప్రకారం భారతదేశపు సుప్రీమ్‌కోర్టు. బిషప్‌లకు, డయాసిస్‌లకు, క్రైస్తవులకు మాత్రము వివాహము చేయుటకు అధికారము డయాసిస్‌ల ఆధ్వర్యములోనికి వచ్చిన సంఘములకు లేదా చర్చిలకు ప్రత్యేకమైన వివాహములు చేయుటకు అధికారపత్రుములు ఇచ్చుటకు 17 జూలై 1872 క్రైస్తవ వివాహముల చట్టం భారతదేశపు రాజ్యంగము అన్ని డయాసిస్‌లకు ఉత్తర్వులు జారీచేసినది.

**AIIC:** డయాసిస్ ఆధ్వర్యంలో ప్రస్తుతం 10,000 ఇండిపెండెంట్ సంఘములు ఉన్నాయి. ప్రతినెల అనేకములైన సంఘములు వారి పేర్లను నమోదు చేసుకొంటున్నారు. ప్రస్తుతం ఆంధ్ర, తెలంగాణ, కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక, ఒరిస్సా, చత్తీస్‌ఘడ్, బీహార్, పంజాబ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, డిల్లీ, రాష్ట్రాలలో కూడా ఎఐఐసి ఆధ్వర్యంలో ఇండిపెండెంటు చర్చిలు సువార్తను ప్రకటిస్తున్నారు. అతి త్వరలో ఇతర రాష్ట్రాలలో బిషప్‌లను అభిషేకించాలని ప్రార్ధించుచున్నాము. మరియు 1872 (చట్టం) కేవలం (ఆర్.సి.యం.) రోమన్ క్యాథలిక్స్, ప్రోటస్టంట్‌లలో, **C.S.I. C.N.I.** (సి.యస్.ఐ., సి.ఎన్.ఐ.) లూథరన్స్, మెదడిస్ట్, ఆర్ధడిక్స్, సిరియన్స్, అను డయాసిస్ వరకే పరిమితమైనది. పైన తెలియపరిచిన డయాసిస్‌లు ఇండిపెండెంట్ చర్చిలు చిన్న చూపు చూస్తు వారిని ఆదరించక వెలివేస్తుంటారు. ఇండిపెండెంట్ చర్చిలకు గుర్తింపు లేని సంఘాలని, ఇలాంటి సంఘకాపరులు పాస్టర్లు కాదని రకరకాలుగా, పాస్టర్లను మనోవేదనకు గురిచేసేవారు. ఈ కారణము చేత ఎఐఐసి-డయాసిస్, సెంట్రల్ గవర్నమెంట్‌చే రిజిష్టరు చేయబడి మరియు ఎపిస్కోపల్ గ్రూపు అయినటువంటి వరల్డ్ కౌన్సిల్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిష్టియన్స్ చర్చిస్ న్యూయార్క్, అమెరికా మరియు ఇంటర్నేషనల్ క్రిష్టియన్ అంబాసిడర్ ఆఫ్ గాడ్ ఆస్ట్రేలియా మరియు **(ISO)** ఇంటర్‌నేషనల్ స్టాండర్ ఆర్గనైజిషన్ లో మరియు అపొస్టలిక్ పాస్టరల్ కాంగ్రెస్ ఆఫ్ యూకె (APC-UK) కూడా ఎఐఐసి-డయాసిస్ అఫిలియేషన్ పొంది ఉన్నది.

## AIIC-DIOCESE ఇండియన్ క్రిస్టియన్ల వివాహ చట్టము 1872

భారతదేశములో క్రిస్టియన్ మతస్థులలో వివాహములకు సంబంధించిన నిబంధనలకు క్రోడికరించి సవరించు ఉపయుక్తమని భావించి ఈ క్రింది విధముగా శాసనము రూపొందించడమైనది.

1872 చట్టంలో బ్రిటీష్ వలస పాలకులచే రూపొందించబడింది. ఆంగ్లేయ క్రిస్టియన్ వేలసంఖ్యలో అప్పటికే వివిధ కారణాలచే భారతదేశంలో స్థిరపడ్డారు. క్రిస్టియన్లు మత ప్రచారకుల బోధనలతో లక్షల సంఖ్యలో హిందువులు క్రిస్టియన్‌మతని స్వీకరించారు. క్రిస్టియన్లు అనే పదం ఇక్కడ స్థిరపడిన విదేశీ క్రిస్టియన్లకు, ఇండియన్ క్రిస్టియన్ అనే పదం హిందుమతం లేక మరొక మతం నుండి క్రిస్టియన్ మతములో మారిన వారికి వర్తిస్తుంది. పైరెండు నిర్వచనాలను నిశితంగా పరిశీలస్తే ఈ విషయం బోధపడుతుంది. అందువలన ఈ చట్టములో క్రిస్టియన్ అనేపదం విదేశి క్రిస్టియన్లకు ఇండియన్ క్రిస్టియన్లకు ఇండియన్ క్రిస్టియన్లు అనే పదం మతం మార్చుకున్న క్రిస్టియన్లకు వర్తిస్తుందని గుర్తించుకోవడం అవసరం.

## క్రైస్తవ వివాహములు చేయుటకు ఈ క్రిందివారు మాత్రమే అర్హులు

1. చర్చిపాస్టర్లు /రెవరెండ్, డయాసిస్ ద్వారా మాత్రమే నియమింపబడినవారు అయితే (**Who has received Diocisaion Episcopal ordination**) ఆ చర్చి యొక్క నింబంధనలు అ డినామినేషన్ యొక్క ఆచార సాంప్రాదాయలకు అనుగుణంగా వివాహక్రమము జరుగవలెను. (**The marriage solemnised according to the rules, rires ceremonics and customs of the church of which he is a minister**

2. చర్చ్ ఆఫ్ స్కాట్‌లాండ్ యొక్క మతాచార్యులు అయితే, స్కాట్లాండ్ ఆచార సాంప్రదాయ ప్రకారముగా వివాహక్రమమును జరిపించవలెను.

3. ఈ చట్టం క్రింద వివాహములు జరుపుటకు అనుమతి పొందిన మతాచార్యులు ( **Clergymen of church of Scotland**) మరియ క్రైస్తవుల ను /సంఘములోని వారు ( **Any minister of religion licenced under th Act of solimnize marriages**)

4. ఈ చట్టం క్రింద నియమింపబడిన వివాహముల రిజిస్ట్రార్ లేక ఆయన సమక్షములో వివాహము జరుగవలెను. (రిజిస్టార్ ఆఫీసులో జరుగు వివాహములు ఒకనెల ముందు వధూవరుల వివరాలు నోటీసు బోర్డులో ఉంచుతారు. 30 రోజుల అనంతరం వివాహములు జరుగును.)

5. ఇండియన్ క్రిస్టియన్ల మధ్య జరుగు వివాహములకు సరిఫికెట్లను అధికారం ఇవ్వబడినవారు డయాసిస్, పాస్టర్లు, రెవరెండ్లు మాత్రమే.

6. "జనన మరణముల వివాహముల రిజిస్ట్రార్ జనరల్" అనగా జనన మరణములు మరియు వివాహ రిజిస్ట్రేషన్ చట్టము 1886 క్రింద నియమించబడిన రిజస్ట్రార్ జనరల్ అని అర్థము.

నోట్: 1 మరియు 5 సెక్షన్లను కలిపి అన్వయించకుండా ఈ చట్టం క్రింద వివాహం చేసుకునే వధూవరులిద్దరూ క్రిస్టియన్లు అయి ఉండాలి. ఇక్కడ ప్రధానంగా తెలుసుకోవలసిన అవసరం ఉన్నది. అదేమిటంటే క్లాజా (1), (2) క్రింద మతాచార్యులకు చర్చి నియమిస్తుంది ఈ క్లాజాఆధారంగా మరియు ప్రభుత్వం వారు ఇచ్చినటువంటి అధికారము బట్టి ఎఐఐసి-డయాసిస్ ఆధ్వర్యంలో వివాహము చేయుటకు సంఘకాపరులకు అధికారములు ఇవ్వడమైనది.

నిబంధన : వివాహము విధిగా చర్చిలోనే జరగాలి. క్రిస్టియన్లలో కులాలు లేకపోయినా అనేక శాఖలవారున్నారు.ఏ శాఖకు చెందిన వారి వివాహం ఆశాఖ సాంప్రదాయానుసారం జరగాలి. మతాచార్యులు లేక రెవరెండ్ (ఫాదర్) ఈ చట్టంచే అధికారం పొందిన మినిస్టర్ ఆఫ్ రెలిజియన్ సమక్షంలో వివాహం జరగాలి. ఇది తప్పనిసరి, లేకపోతే వివాహం రిజిస్ట్రార్ ఎదుటగాని లేక వివాహ ధృవీకరణ పత్రలను జారీచేసే అధికారి ఎదుటగాని వివాహం జరగాలి.

"మైనర్" అనగా "18 సం॥లు పూర్తికాని వారు అని అర్థము. ఆ వ్యక్తికి భర్త/భార్య చనిపోయి ఉండరాదు.

**Not a widower a widow**

## డయాసిస్ ద్వారా వివాహముల చేయుటకు అధికారము తీసుకొనిన దైవజనులు ఈ నిబంధనలు తప్పక పాటించవలెను

1 మీకు ఇచ్చిన వివాహ అధికారపత్రమును ఇతర కాపరులకు వివాహము చేయడానికి అధికారము ఇవ్వకూడదు.
2 వధూవరులు పూర్తిగా మేజరులై ఉండాలి. (స్త్రీలకు 18 సం.లు, పురుషులకు 21 సం.లు నిండి వుండాలి)
3 విధవరాండ్రళకు, భార్యను విడిచిన వారికి వివాహములు చెయాడానికి, కోర్టువిడాకుల సర్టిఫికెట్టు ఉండాలి.
4 పాశ్యాత్యదేశముల నుండి వచ్చిన వారికి కూడ వివాహములు చెయ్యవచ్చును.
5 మూడు ఆదివారములు వివాహపు ప్రకటన విధిగా మీ సంఘ చర్చిలో ప్రకటించాలి.
6 ప్రకటనలు చేసినట్లుగా వివాహదిమున ధృవీకరణ పత్రమును వధూవరులకు ఇవ్వవలెను.
7 ఫారమ్-4ను పూర్తిచేసి వధూవరులకు వివాహసర్టిఫికెట్ ఇవ్వవలెను.
8 ఫారమ్-4ను మీ గ్రామంలో ఉన్న ప్రభుత్వ మ్యారేజి రిజిష్టర్ గారికి 10 రోజులలో ఇచ్చి, ఫారమ్-4 మీద సంతకము మరియు రబ్బరు స్టాంపులు విధిగా వేయవలెను. ఈ ఫారం జిరాక్స్ డయాసిస్ ఆఫీసునకు పంపవలెను.
9 ఫారమ్-4ను జమచేసే సమయంలోను, వివాహములను చేసే సమయంలోను నిలువుటంగిని లేదా క్లర్జి షర్ట్ మరియు స్టోల్ (మెడలో వేసుకునే కండువా)ను విధిగా ధరించవలెను లేనిచో ఆ పెళ్ళి రద్దగును
10 మీరు చేసిన వివాహముల పత్రములను పోస్టు ద్వారా పంపించవచ్చును. కాని రిజిష్టర్ ఎకానాలెడ్జిమెంట్ ద్వారా మాత్రమే పంపి, తిరిగి వచ్చిన ఎకనాలెడ్జిమెంట్ కార్డును జాగ్రత్తగా ఉంచుకొనవలెను.

11 మీరు ఉపయోగించవలసిన రబ్బరు స్టాంపులు ఈ విధంగా ఉండాలి.

ఎ) For మీచర్చి పేరు ఉదా: **For CCF Church**

బి) సంతకం ⟶

సి) రెవరెండ్ పేరు **Rev. Abraham Peter**

డి) AIIC-DIOCESE Ordiained minister **AIIC-DIOCESE Ordained Minister**

ఇ) మీ గ్రామము పేరు, జిల్లా పేరు **Ordained minister Vijayawada-1 A.P.**

12 రౌండ్ స్టాంప్ సీల్ చేయించుకోనవలెను.

1) రౌండ్‌లో చర్చి పేరు, గ్రామము, జిల్లా, రాష్ట్రం రావలెను.

2) సీలు మధ్యలో విధిగా AIIC-DIOCESE రావలెను.

3) లైసెన్సు నెంబర్ తప్పనిసరిగా రావలెను. ఉదా: 0011/AP/2012




## లైసెన్సు పొందుటకు వారికి కావలసిన డాక్యుమెంట్లు

1) మీయొక్క బాప్తిస్మము ఓరిజినల్ సర్టిఫికెట్ జతపర్చవలెను.

2) మీరు 5 సంవత్సరములు పాస్టర్‌గా పని చేస్తున్నట్టుగా మీ ప్రాంతములోని గుర్తింపుగల పాస్టర్‌గారిచే ధృవీకరణ పత్రము లెటర్‌ప్యాడ్ మీద వ్రాసి తీసుకొని రావలెను, (ధృవపత్రము).

3) మీరు మీ యొక్క చర్చి బోర్డుపేరు ముందు నిలబడి దిగిన పోస్టుకార్డు సైజులో ఉండాలి.

4) మీ కుటుంబ ఫామిలీ ఫోటో పోస్టుకార్డు సైజులో ఉండాలి.

5) నాలుగు పేజీలు తగ్గకుండా మీ యొక్క సాక్ష్యము జతపర్చవలెను.

6) 7వ తరగతి లేదా 10వ తరగతి స్కూల్ సర్టిఫికెట్ జతపర్చవలెను. లేనిచో మీ యొక్క జన్మదినము సర్టిఫికెట్ జతపర్చవలెను. (తహశీల్‌దార్ ఇచ్చినది లేదా మెడికల్ ఆఫీసర్ నుండి)

7) పౌరసరఫరాల కార్డు, ఓటరు కార్డు మరియు మీ చర్చి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ విధిగా జతపర్చవలెను.

8) 20 పాస్‌పోర్టు సైజు ఫోటోలు ఆధార్ కారు ఉండాలి.

9) నిలుపుటంగీ తప్పనిసరిగా కుట్టించుకోవాలి లేదా క్లర్జ్ చొక్కా డయాసిస్ ద్వారా రూ॥500/- చెల్లించి పొందవలెను.

10) స్టోల్ (కండువా) విధిగా ధరించాలి రూ॥500/- చెల్లించి పొందవలెను (ఇతర కండువాలు వాడరాదు).

11) అదనపు వివాపు పుస్తకములు కావాలనుకునేవారు రూ॥300/- చెల్లించి పొందవలెను. పోస్టు ద్వారా రూ॥ 400/- చెల్లించాలి.

12) బాప్తిస్మము సర్టిఫికెట్ల ఒక్క పుస్తకము రూ॥100/-లు

13) వివాహపు బాండ్ సర్టిఫికెట్ ఒక్కటి రూ॥50/-లు

14) డయాసిస్ యొక్క పాటల సిడిలు ఒక్కటి రూ॥50/-లు మరియు డివిడి లు 100 రూ/- మాత్రమే.

## AIIC-DIOCESE ఎఐఐసి-డయాసిస్ లాభాలు

1 ప్రతి ఇండిపెండింట్ చర్చిలకు డయాసిస్ ద్వారా అఫిలియేషన్ ఉంటుంది.

2 స్వచ్ఛంద సేవా కార్యక్రమములకు అనగా ఛారిటి పనులకు ఫండ్ కొరకు AIIC-DIOCESE బిషప్ ద్వారా ఫడింగ్ ఏజెనెసిస్‌లకు రికమెండ్‌షన్ చేయబడును.

3 డయాసిస్ అనుబంధములోనికి వచ్చిన వారికి వివాహము చేయుటకు అధికారము ఇవ్వబడుట (నిబంధనలు వర్తించును)

4 ప్రతి ఇండిపెండింట్ చర్చికి ప్రొటెక్షన్ మరియు అన్యమతస్థుల వారి నుండి కాపాడబడును.

5 ఇండిపెండెంట్ పాస్టర్లకు అభిషేకములు వారి అర్హతలను బట్టి పరీక్షల ద్వారా(D,th., B.Th., B.D., M.Th., D.D.) డాక్టరేట్లు సర్టిఫికెట్లు ఇవ్వబును (నిబంధనలు వర్తించును.)

6 ప్రతి జిల్లా నుండి బిషప్‌లు కావాలి గుర్తించి మంచి అనుభవము, సాక్ష్యమును బట్టి బిషప్‌కు పట్టాభిషేకము ఉంటుంది.

8 డయాసిస్ ద్వారా మీ యొక్క చర్చి రిజిస్ట్రేషన్స్ చేయబడును. (నిబంధనలు వర్తించును.)

9 డయాసిస్ ద్వారా మెంబర్లకు పాన్ కార్డులు మరియు చార్టెడ్ అకౌంటెంట్ ద్వారా అడిటింగ్ చేయబడును. (నిబంధనలు వర్తించును)

10 F.C.R.A. (ఎఫ్.సి.ఆర్.ఎ) మరియు 12ఎ, 80జి లను పొందుకొనుటకు డయాసిస్ ద్వారా మార్గము చూపబడును. (నిబంధనలు వర్తిటస్తాయి

11 ప్రభుత్వం ద్వారా రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ ద్వారా చర్చిలు కట్టకోవడానికి ఫండ్ కొరకు రికమెండ్ చేయబడును.

12 బీద క్రైస్తవులకు ప్రభుత్వం ద్వారా గ్రూపు వివాహములకు నూతన వధూవరులకు వివాహానికి అయ్యే ఖర్చు ప్రభుత్వం ద్వారా ఇప్పించడును.

13 హైద్రాబాద్‌లోని సెంట్రల్ డయాసిస్ ఆఫీస్‌లో ఇతర జిల్లాల నుండి వచ్చే పాస్టర్లకు బసచేయుటకు ఉచిత గెస్ట్‌హౌస్ కలదు.

## వివాహములు చేసిన పిదప విధిగా డయాసిస్ ఆఫీసుకు మరియు రిజిస్టార్ ఆఫీసుకు పంపించవలసిన డాక్యుమెంట్ల వివరములు

1 మారేజ్ సర్టిఫికెట్స్-ఫారమ్ -4 ఒరిజినల్ కాపీ పంపించవలెను.

2 మొదటి ప్రకటనల ముందు సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలు జతపరచవలెను.

3 ప్రకటనల అనంతరం సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలు జతపరచవలెను.

4 వధువు, వరుడు యొక్క బాప్తిస్మము సర్టిఫికెట్ కాపీలను జతపరచవలెను.

5 బాండ్ పేపరు పై వధువు, వరుడు సమ్మతపు ఒడంబడిక వ్రాయించిన పత్రములు జతపర్చవలెను.

6 బాండ్ పేపరు పై వధువు తల్లి తండ్రి సమ్మతపు ఒడంబడిక వ్రాయించిన పత్రములు జతపర్చవలెను.

7 బాండ్ పేపరు పై వరుడు తల్లి తండ్రి సమ్మతపు ఒడంబడిక వ్రాయించిన పత్రములు జతపర్చవలెను.

8 వివాహము రోజు పాస్టరు గారు నిలువుటంగి లేదా క్లర్జి చొక్కా మరియు మెడలో కండువా విధిగా ధరించి వధువు, వరుడుతో దిగిన ఫోటో విధిగా జతపర్చవలెను.

9 రిజిస్ట్రార్ ఆఫీసుకు పంపినట్లుగా నిర్ధారణ పత్రములు మరియు పెండ్లి పత్రికలు డయాసిస్ ఆఫీసుకు పంపవలెను.

10 ప్రతి సంవత్సరము లైసెన్స్‌లు రెన్యువల్ విధిగా చేయించుకోవలెను.

11 ప్రతి వివాహానికి రూ. 100/-లు విధిగా చెల్లించవలెను. మరియు రెన్యువల్ ఫీజు సం. రూ 500/- విధిగా చెల్లించవలెను.

12 వధువు, వరుని యొక్క వయస్సు నిర్ధారణకై రేషన్ కార్డు జిరాక్స్ మరియు వారి యొక్క స్టడీ సర్టిఫికెట్స్ పైన తెలిపిన ధృవ పత్రములు విధిగా మీరు 30 రోజులలో డాక్యుమెంట్లు డయాసిస్ ఆఫీసుకు మరియు మీ ప్రాంతములోని మ్యారేజి రిజిస్ట్రార్ ఆఫీసునకు విధిగా పంపించవలెను.

## డాక్యుమెంట్లు పంపించవలసిన సెంట్రల్ డయాసిస్ ఆఫీస్ అడ్రస్

**Arch bishop Dr. R. Harry, Sebastian,** AIIC-Diocese
H.No.1-171/1 4th Floor, Amrith Complex, Snehapuri Colony,
Mothi Nager, Hyderabad - 18, T.S. 040-23831410,40154855
Email: aiicdiocese@gmail.com, www.aiicdiocese.org

**Axis Bank A/c. No-914020006542436 - IFS code. UTIBOOO1922, Moti Nagar Branch Hyd. T.S.**

# ఆల్ ఇండియా ఇండిపెండెంట్ చెర్చెస్ యూనియన్
# ఐక్య యూనియన్ AIIC UNION

Certified Under ISO 9001:2008
JAS-ANZ
Acc.No. M31112041N

Registered Under Government of India & Affiliated in World in World Council of Independent Christian Churches (WCICC) Newyork, USA& International Christian Ambassidors of God (ICAG) Australia.

## కీర్తనలు 133:1 సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంతమేలు! ఎంత మనోహరము.

ప్రభునందు ప్రియ దైవసేవకులారా మరియు సంఘ కాపరులారా! మీ అందరికి తండ్రి కుమార పరిశుద్ధాత్మ నామములో శుభములు.

### యూనియన్ అనగా:- హక్కుల కొరకు పోరాడు సంస్థ అని అర్థము.

మన భారతదేశములో అనేకమైన యూనియన్‌లు వున్నవి అవి ఏ మనగా, :- ప్రభుత్వ ఉద్యోగములో ఉన్నవారికి గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ అని, నాన్ గెజిటెడ్ యూనియన్ ఆఫీసర్స్ అలాగే, కార్మిక యూనియన్‌లు మరియు డాక్టర్లకు, లాయర్లకు మరియు రైల్వే కూలీలకు, రిక్షా తొక్కుకునే వారికి కూడా యూనియన్ కలదు, కాని దేవుని సేవ చేసే కాపరులకు మరియు సువార్తీకులకు యూనియన్ లేదు. కారణము, క్రైస్తవలోకములో హక్కుల కొరకు పోరాడు. నాయకులు లేరని చెప్పవచ్చును, ఒక వేళ ఉన్నను వారి వారి ప్రాంతములలో పాస్టర్ల అసోషియేషన్లు, ఫెలోషిప్‌లు కౌన్సిల్‌లు, ఇతర పేర్లతో ఉన్నాయి కాని ఇండిపెండెంట్ పాస్టర్లకు మాత్రమే భారతదేశంలో ఎక్కడ యూనియన్ లేదు. 2007 సంవత్సరము జూన్ 5వ తారీఖున దేవుని కృపచే పరిశుద్ధాత్మ ప్రేరేపణచే మొట్టమొదటిగా ఇండిపెండెంట్ చర్చెస్ యూనియన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌గా, రిజిస్ట్రేషన్ చేయించి ఆంధ్రప్రదేశ్ అంతటా కమిటిలు వేసినాము. సైకిలు లేని వారికి సైకిళ్లు, చర్చికి లైట్లు, సౌండ్ సిస్టమ్స్ మరియు చర్చిలకు పులిపిట్‌లు ఇవ్వడం జరిగింది. విధవరాలైనటువంటి పాస్టరమ్మలకు ప్రతి నెల రూ. 500/-పెన్షన్ పతకములు ఇస్తున్నాము. మరి ముఖ్యముగా హైదరాబాదులో నెషనల్ ఆఫీసు కలదు. అందులోనే కాపరుల కొరకు, ఉచిత వసతి కల్పించినాము. ప్రతి రోజు అనేకమైన సంఘ కాపరులు ఉచిత వసతి (గెస్ట్ హౌస్)ను వినియోగించు కొంటున్నారు.

భారతదేశములో నిజమైన సేవ అనగా, సువర్త సేవ చేస్తున్న సంఘాలలో మొట్ట మొదట సంఘాలు, ఇండిపెండెంట్ సంఘాలు మాత్రమే కష్టపడి సువార్త పని చేస్తున్నారు. మన దేశములో అలనాడు బ్రిటిష్‌ర్లు పరిపాలించి తిరిగి మన దేశమును అప్పగించి వెళ్ళే సమయంలో RCM, CSI, CNI, Luthran, MBM, Methodist, డినామినేషన్లకు, బ్రిటిషర్లకు దేవుడు ప్రేరేపించిన ప్రకారము వారి, వారి డినామినేషన్లకు, ఆస్తులు చర్చిలు అప్పగించి, ప్రతి నెల వారికి జీతాలు, వాహనములు,ఆసుపత్రులు, పాఠశాల భవనములు, సమాధి తోటలు, సమస్తము పైన తెలిపిన డినామినేషన్లకు అప్పగించి వెళ్లారు.

ప్రస్తుత యుగములో వారు ఎలాంటి స్థితిలో జీవిస్తున్నారో అందరికి తెలుసు. పైన తెలిపిన డినామినేషన్ల సుఖభోగములు కూడా మనకు తెలుసు, ఈ డినామినేషనులు కాకుండా మరికొన్ని మిషనరి సపోర్టు గల పెద్ద పెద్ద సంఘములు లేకపోలేదు. వీరంతా బీద పాస్టర్లను మీటింగులకు, భోజనము పెట్టి బస్సు ఆటో చార్జీలు ఇచ్చి ఆరోజుకు రూ.100/- నుండి రూ. 500/- వరకు బహుమానముగా ఇచ్చి పాస్టర్లను వారి ఆదీనంలో వంద సంఘాలు, 500 సంఘాలు, 1000 సంఘాలు ఉన్నట్టుగా తెల్ల వారికి అనగా మిషనరీలకు చూపిస్తూ, మన పేరిట కోట్ల కోట్ల గడిస్తూ జల్సాగా తిరిగే దైవజనులు లేక పోలేదు. అదే విధంగా పెద్ద పెద్ద కూటాలు పెట్టి మిషనరీలకు మనలను చూపించి వారి సత్తా చాటుకుని, తిరిగి వారే కుటాలలో స్టేజి మీద ఉంటారు. మిషనరీలతో, స్టార్ హోటల్స్ లలో జల్సా చేసి వారితే పాటే అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, లకు ఈ పెద్ద పాస్టర్లు ప్రయాణమై అక్కడ విడియో, ఫోటోలు చూపిస్తూ డబ్బులను పోగు చేస్తూ, వారిపిల్లలను అక్కడ చదివిస్తూ వారు కూడా మిషనరీలుగా మారి మనకు ఇక్కడ ఇవ్వవలసిన ప్రతి నెల సపోర్టు ఇవ్వక, ఇచ్చిననూ అందులో నుండి దశమ భాగము పేరిట సగం సొమ్మును తీసికొని ఇండిపెండెంట్ పాస్టర్లను మనస్థాపానికి గురి చేస్తూ మనో వేదనకు గురి చేసిన దినములు లేక పోలేదు. ఇలాంటి ఎన్నో సమస్యలు కోకొల్లలుగా ఉన్నాయి. మన ఇండిపెండెంట్ పాస్టర్లు అనేక మంది వీటన్నింటిని ఒర్చుకొంటూ ఓపికతో, సహనంతో ఉన్న సమయంలోమీరు చేసినా కన్నీటి ప్రార్థన వలన, మన తండ్రి చిత్తానుసారము, పరిశుద్ధాత్మప్రేరేపణ చేత ఈ యొక్క యూనియన్ ను స్థాపించడమైనది.

కాబట్టి ఇండిపెండెంట్ దైవ జనులకు, కాపరులకు మా పిలుపు ఇదే ఐక్యంగా ఉందాము. ఐక్యంగా పోరాడుదాం. ఈ యూనియన్ మనది. యూనియన్ మనందరిది. కావున రండి! ఎఐఐసి యూనియన్‌లో చేరండి! ఐక్యతగా ఉందాము మనహక్కుల కొరకు పోరడుదాం. మన తండ్రి అయిన దేవుని ప్రేమ యేసుక్రీస్తు కృపయు, పరిశుద్ధాత్మ యొక్క అన్యోన్యసహవాసము, మీ అందరికి మంచి ఆరోగ్యమును, దీర్ఘఆయుష్షను, ధనమును, ఆశీర్వాదములు కలుగునుగాక.......

ఆమెన్... ఆమెన్.... ఆమెన్...

**ఎఐఐసి-యూనియన్ ముఖ్య ఉద్దేశ్యములు-లక్ష్యములు మరియు చేయతలపెట్టిన కార్యక్రమాలు:**

1 ప్రతి రాష్ట్రములోని జోన్ల యూనియన్ మెంబర్లందరూ ప్రతినెల మొదటి దినమున-28 రాష్ట్రములో ఆ దినము ఉదయ కాలము 6.00 నుండి ఉ. 10.00 గం.ల వరకు కాపరుల కొరకు, కాపరుల కుటుంబము కొరకు,వారి సంఘముల కొరకు, మరియు వారి ప్రత్యేకమైన అవసరాల కొరకు ప్రార్థనలు మన దేశమంత విధిగా చేయాలి. (ఇది ఎఐఐసి-యూనియన్ యొక్కనిబంధన)

2 ఏ జిల్లాలోనైనను ఏ రాష్ట్రములోనైనను అన్యమత ప్రచార అనుబంధ సంస్థలు లేదా ఇతర విగ్రాహారాదికుల సంస్థలు పాస్టర్లను కొట్టినపుడు లేదా వారి చర్చిలను కూలగొట్టినపుడు, బహిరంగ కూటలను అడ్డుకొన్నపుడు ఆ రాష్ట్రములోని కమిటి ఎఐఐసి-యూనియన్ అన్ని జిల్లాలలోను పాస్టర్లంతా వచ్చి ఈ దాడులను అడ్డుకుంటారు. అవసరమైతే పోరాటము చెయ్యాలి.

3 అన్య మతస్థులు ఇండిపెండెంట్ పాస్టర్లపై దాడి చేసి గాయపరచినప్పుడు వారికి కావలసిన వైద్యసదుపాయములకు తగినంత సహాయము ఎఐఐసి-యూనియన్ ద్వారా అందించబడును.

4 ఎఐఐసి-యూనియన్ ద్వారా ఇండిపెండెంట్ పాస్టర్లకు వివాహములు చేయుటకు లైసెన్సులు డయాసిస్ ఆధ్వర్యంలో ఇవ్వడం జరుగుతుంది.

5 మీ సంఘములో వివాహములు కాని వారి ఫోటోలు మరయు వారి వివరాలు ఇచ్చినట్లైతే వారికి అనుకూలంగా ఉండే పెండ్లి సంబంధములు ఖర్చు లేకుండగా చూపించబడును.

6 కూటములు పెట్టినప్పుడు గ్రౌండ్ మరియు సౌండ్ సిస్టమ్, పోలీస్ పర్మిషన్ ఎఐఐసి-యూనియన్ ద్వారా అవసరము ఉన్నవారికి ఇప్పించబడును.

7 అమెరికా లేదా ఇతర దేశములకు వెళ్లు వారికి విసా విషయమై బిషప్ హోదాలో ఎఐఐసి-యూనియన్ లో వున్న వారికి రికమెండేషన్ లెటర్ ఇవ్వబడును.

8 హైదరాబాదు ఎఐఐసి-యూనియన్ ఉచిత గెస్టహౌస్ సదుపాయము కల్పించబడును. ఒక్కరోజు కంటే ఎక్కువ రోజులు వసతి కావల సిన వారు రోజుకు రూ.200/- చెల్లించవలసి వుంటుంది.

9 ప్రతి ఎఐఐసి-యూనియన్ మెంబర్‌కు ఐడిండిటి కార్డులు తప్పక ఇవ్వబడును. ప్రతి ఒక్కరు దీనిని విధిగా దరించాలి.

10 బ్యాంకు లోన్ ద్వారా బైకులు లేదా కార్లు వాహనములు కొనుగోలు చేయుటకు మార్గము చూపబడును మరియు రికమెండేషన్ చేయబడును.

11 సేవకుల పిల్లలు కొరకు ఇంజినీరింగ్, మెడికల్ నర్స్ ట్రైనింగ్, బి,యడ్ చదువుల కొరకు రికమెండే చేయబడును.

12 ప్రతి జిల్లాలోను మరియు రాష్ట్రములలోను డయాసిస్ కొరకు బిషప్‌లు అగుటకు అవకాశం కల్పించబడును.

13 ఎఐఐసి-డయాసిస్ ద్వారా ఆర్డినేషన్ మరియు Bth, B.D,. D. M.th,. M.D. D.D. Certificates (పరీక్ష ద్వారా) సర్టిఫికెట్లు ఇవ్వబడును. (నిబంధనలు వర్తించును).

14 ఎఐఐసి-యూనియన్ ద్వారా స్వల్ప ఖర్చులతో మినిస్ట్రీస్ రిజిస్ట్రేషన్, PAN Card, FCRA,12 AA & 80 G (V&VI) ఇప్పించబడును. (నిబంధనలు వర్తించును.) మీ సంఘముల (చర్చిల) రిజిస్ట్రేషన్ మరియు ఎకౌంటింగ్ (జమ ఖర్చులు) మరియు ఆడిట్ ఎలా చేయ్యాలో ఎఐఐసి-యూనియన్ ద్వారా ఉచిత ట్రైనింగ్ ఇవ్వబడును. మరియు ఆడిటర్ ద్వారా మీ సంస్థల/ చర్చిల ఆడిట్ చేయబడును.

15 ప్రతి సంవత్సరము యూనియన్ మెంబర్‌షిప్ కొరకు రూ. 500/- విధిగా కట్టాలి, మరియు ప్రతినెల రూ.20/-సభ్యత్వరుసుము విధిగా చెల్లించాలి.

ఇట్లు ప్రభు యేసు క్రీస్తు సేవలో

**ఆర్చి బిషప్. డా॥ ఆర్. హ్యారీ సెభాస్టియన్** నేషనల్ ఛైర్మన్ ఎండ్ నేషనల్ బిషప్

**# H.NO. 1-171/1, 4th Floor, Amrith Complex, Snehapuri Colony, Mothi Nager, Hyderabad - 18, A.P.**

**Tel.: + 40023831410**

**E-mail : aiicdiocese@gmail.com / aiicunion@gmail.com**

**websit : www.aiicdiocese.org**

5. మైనారిటి కార్పోరేషన్ ద్వారా, లోన్లు మరియు చర్చి నిర్మాణముకొరకు ధనసహాయము ఇప్పించబడును.

6. మైనారిటి కార్పోరేషన్ ద్వారా సాముహిక వివాహములకు ధనసహాయము కాలేజి చదివె పిల్లలకు మరియు స్కూల్ పిల్లలకు, స్కాలర్ షిప్‌లు ఇప్పించ బడుతుంది.

7. మీ ప్రాంతములో సమాధులతోటగు రక్షణగా గోడలు కట్టుటకు కార్పోరేషన్ ద్వారా ఆర్థిక సహాయం ఇప్పించబడును.

8. రాజకీయంగా ఎదగాలనుకున్నవారికి ప్రోత్సము మరియు నామినెటెడ్ పదవులకొరకు యూనియన్ సహకరిస్తుంది.

9. **NGO** లకు ప్రాజెక్టులు ఎలా వ్రాయలో యూనియన్ ద్వారా సహకారము ఇవ్వబడుతుంది.

10. ఉద్యోగాలు లెని వారికి ఉద్యోగాలు మరియు ప్రభుత్వంలో అవకాశములు ఉన్నచో రెమెండెషన్ చెయ్యబడును.